# 35- చిత్రపటములు - వాటి ఆదేశాలు

عن أبي طلحة ﵁ قال: قال رسول الله ﷺ: **لاتدخل الملائكة بيتا فيه كلب ولا صورة**

**"కుక్క మరియు చిత్రము ఉన్న ఇంటిలో దైవదూతలు ప్రవేశించరు"** అని ప్రవక్త ﷺ సెలవిచ్చినట్లు, అబూ తల్హా రజియల్లాహు అన్హు ఉల్లేఖించారు. (బుఖారి, ముస్లిం).

عن عبد الله بن مسعود ﵁ قال: سمعت رسول الله ﷺ يقول: **إن أشدّ الناس عذابا عند الله يوم القيامة المصوِّرون**.

**"ప్రళయదినాన అల్లాహ్ వద్ద ప్రజలలో అందరికంటే కఠిన శిక్ష చిత్రాలు చిత్రించేవారికి అగును"** అని ప్రవక్త ﷺ చెప్పగా నేను విన్నాను అని అబ్దుల్లాహ్ బిన్ మస్ఊద్ రజియల్లాహు అన్హు ఉల్లేఖించారు. (బుఖారి, ముస్లిం).

عن عائشة ﵂ أنها اشترت نَمْرقة فيها تصاوير، فلما رآها رسول الله ﷺ قام على الباب فلم يدخل، فعرفت في وجهه الكراهية، قالت: قلت يا رسول الله أتوب إلى الله ورسوله، ماذا أذنبت؟ قال: ما بال هذه النمرقة؟ قالت: اشتريتها لتقعد عليها وتوسّدها، فقال رسول الله ﷺ: **إن أصحاب هذه الصور يعذَّبون يوم القيامة ويقال لهم: أَحْيوا ما خلقتم، وقال: إن البيت الذي فيه الصور لا تدخله الملائكة.**

ఆయిష రజియల్లాహు అన్హా కథనం: తను ఒక దిండు కొన్నారు. దానిపై బొమ్మలు వేసి ఉన్నాయి. ప్రవక్త ﷺ దాన్ని చూచి, తలుపు దగ్గరే ఆగిపోయారు. ఇంట్లోకి ప్రవేశించలేదు. నేనాయన ముఖములో ఆగ్రహ చిహ్నాలను చూసి, 'ప్రవక్తా! నేను అల్లాహ్ ముందు, ఆయన ప్రవక్త ముందు పశ్చాత్తాపపడుతున్నాను (క్షమాపణ కోరుకుంటున్నాను). నేను చేసిన తప్పేమిటో సెలవియ్యండి' అని అన్నాను. దానికి ఆయన "**ఈ దిండేమిటి?**" అని అడిగారు. 'ఈ దిండుని మీరు ఆనుకొని కూర్చుంటారన్న ఉద్దేశ్యంతో కొన్నాను' అని చెప్పాను నేను. అప్పుడు ప్రవక్త ﷺ "**బొమ్మలను వేసి (తయారు చేసే) వాడ్ని అల్లాహ్ ప్రళయదినాన శిక్షిస్తాడు. నీవు సృష్టించిన దీనికి ప్రాణం పొయ్యి అంటాడు అల్లాహ్ అతనితో. (అతనా పని చేయలేడు)**" అని చెప్పారు ప్రవక్త ﷺ. "**బొమ్మలు, చిత్రములున్న ఇండ్లల్లో దైవదూతలు ప్రవేశించరు**" అని కూడా చెప్పారు. (బుఖారి, ముస్లిం).

## విశేషాలుః

1- ఫోటోలు చిత్రించుట నిషిద్ధం. అది మహా పాపాల్లో ఒకటి.

2- చిత్రాలున్న ఇండ్లల్లో దైవదూతలు ప్రవేశించరు.

3- ప్రళయదినాన చిత్రకారులకు అందరికంటే ఎక్కువ శిక్ష పడుతుంది.